ChimataMusic.com
Patha Patala Parnasala

# చినుకు చినుకు పడుతూ వుంటే.. తడిసి తడిసి ముద్దవుతుంటే

చిత్రం: ఇద్దరూ అసాధ్యులే (1979)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం: సత్యం

గీత రచయిత:

---

పల్లవి:

చినుకు చినుకు పడుతూ వుంటే.. తడిసి తడిసి ముద్దవుతుంటే

ఒదిగి ఒదిగి ఒకటైపోతూ.. ఒకరికొకరు చలిమంటైతే..

అయితే!

జోహారు జోహారు ఈ వానకు.. ఈ హాయి లేదోయి ఏ జంటకూ

ChimataMusic.com
Patha Patala Parnasala

చినుకు చినుకు పడుతూ వుంటే.. తడిసి తడిసి ముద్దవుతుంటే

ఒదిగి ఒదిగి ఒకటైపోతూ.. ఒకరికొకరు చలిమంటైతే..

అయితే!

జోహారు జోహారు ఈ వానకు.. ఈ హాయి లేదోయి ఏ జంటకూ

ఆహా హా..ఆఆ..

హ హ హహ.. హ హ హ.. హ హ హ

చరణం 1:

చెయ్యి నడుము చుట్టేస్తుంటే.. చెంప చెంప నొక్కేస్తుంటే

చిక్కు కురులు చిక్కం వేయగా

చెయ్యి నడుము చుట్టేస్తుంటే.. చెంప చెంప నొక్కేస్తుంటే

చిక్కు కురులు చిక్కం వేయగా

ఆఆ.. ఆఆ..ఆఆ..

ఊపిరాడలేదని నువ్వు.. ఉక్కిరిబిక్కిరి అవుతూ వుంటే

జేజేలు జేజేలు ఈ రోజుకు.. ప్రతి రోజు ఈ రోజు అయ్యేందుకు

చినుకు చినుకు పడుతూ వుంటే.. ఆ..ఆఆ

తడిసి తడిసి ముద్దవుతుంటే.. ఆ.. ఆఆ

ఒదిగి ఒదిగి ఒకటైపోతూ.. ఒకరికొకరు చలిమంటైతే

జోహారు జోహారు ఈ వానకు.. ఈ హాయి లేదోయి ఏ జంటకూ

చరణం 2:

సొంపులన్ని దాచే మేర.. ఒంటినంటి వున్నది చీర..

తొలగిపోతే రట్టవుతుందిరా

సొంపులన్ని దాచే మేర.. ఒంటినంటి వున్నది చీర..

తొలగిపోతే రట్టవుతుందిరా

ఆఆ.. ఆఆ..ఆఆ..

గుట్టుగున్న నిను చూస్తుంటే..కొంటె కోర్కె నాకొస్తుంటే

పదునైన పరువాన్ని ఆపేందుకు.. పగ్గాలు లేవింక జంకెందుకు

ChimataMusic.com
Patha Patala Parnasala

చినుకు చినుకు పడుతుఉ వుంటే.. ఆ.. హా

తడిసి తడిసి ముద్దవుతుంటే.. ఆ.. హా

ఒదిగి ఒదిగి ఒకటైపోతూ.. ష్.. ఆ.. హా

ఒకరికొకరు చలిమంటైతే..

జోహారు జోహారు ఈ వానకు.. ఈ హాయి లేదోయి ఏ జంటకూ